ఈ-పేపర్ తెలుగు డైలీ 8PM

# ఇయ్యాల్టి NEWS

Local 2 GlobaL

https://epaper.eyyaltynews.in/

శనివారం, జులై 18, 2026

## స్కైరూట్ రాకెట్ స్పీడు.. పీఎం మోడీ 'ఎక్స్'లో ఇచ్చిన రేటింగు..

# 'విక్రమ్-1' ప్రయోగంపై ప్రధాని కిర్రాక్ ట్వీట్!



ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 18: మన హైదరాబాద్ దేశీయ స్టార్టాప్ సంస్థ 'స్కైరూట్ ఏరోస్పేస్' పూర్తిగా ప్రైవేట్‌గా తయారు చేసిన మొట్టమొదటి ఆర్బిటల్ లాంచ్ వెహికల్ 'విక్రమ్-1' రాకెట్ ప్రయోగంతో సరికొత్త హిస్టరీ క్రియేట్ చేసింది.. ఈ చరిత్రాత్మక ఘట్టం చూసి ప్రధాని నరేంద్ర మోడీ సారు ఎక్స్ వేదికగా స్కైరూట్ టీమ్‌కు గట్టిగా శుభాకాంక్షలు చెప్పారు. ఈ ఫోర్-స్టేజ్ రాకెట్ మన ఇండియన్ స్పేస్ హిస్టరీలోనే ఒక మైలురాయి అని, మన యువతలో ఉన్న టాలెంట్, కసి, పట్టుదలకు ఈ మిషనే ఒక బెస్ట్ ఎగ్జాంపుల్ అని మోడీ ఖుష్ అయ్యారు.

కేంద్ర ప్రభుత్వం స్పేస్ సంస్కరణలతో ప్రైవేట్ కంపెనీలు ఎట్లా దూసుకుపోతున్నాయో చెప్పడానికి ఈ ప్రయోగమే సాక్ష్యమన్నారు. 'విక్రమ్-1' సక్సెస్‌తో అంతరిక్షంలో మన జెండా పాతాలని ఆకాంక్షిస్తూ.. పబ్లిక్ అంతా, ముఖ్యంగా యూత్ హ్యాష్‌ట్యాగ్‌తో స్కైరూట్ టీమ్‌కు ఫుల్ సపోర్ట్ అందించిండు పీఎం మోడీ!



ఫలించిన పాటిల్ చర్చలు.. ఒక్కటైన్రు బండి సంజయ్, ఈటల రాజేందర్

2



ఈ ఏడాది 7 ప్రయోగాలు- రెండు నెలల్లోనే నెక్స్ట్ మిషన్: ఇస్రో చైర్మన్

2



సీమైన్లు ఢీకొని చమురు ట్యాంకర్లు పేలాయని ఇరాన్ ప్రకటన- ఖండించిన అమెరికా

2



కారు ఎక్కినం.. కేకు తిన్నం.. పిల్లల ముఖాల్లో పైసల్లేని సంతోషం!

3



అంబర్‌పేట శ్రీరమణ చౌరస్తా బస్ స్టాప్ వద్ద ఏర్పాటు చేసిన షెల్టర్



రాష్ట్రపతి చేతుల మీదుగా నేషనల్ అవార్డు అందుకుంటున్న మోరశ్రీరాములు ముదిరాజ్

# అంబర్‌పేట అడ్డాపై 'శ్రీరాములన్న' మార్క్..!

### సొంత పైసలతో రాత్రికి రాత్రే కిర్రాక్ బస్ షెల్టర్

### శ్రీరమణ చౌరస్త కాడ....ప్యాసింజర్ల తిప్పలు ఖతం..

### ఎండొచ్చినా వానొచ్చినా ఇగ 'నో టెన్షన్'

### రాష్ట్రపతి అవార్డుల లీడరు...రంగంలోకి దిగితే రికార్డులే!

### లీడరంటే గిట్ల ఉండాలె.. అంబర్‌పేటల షేక్ ముచ్చట!

ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, జూలై 18: అంబర్‌పేట గల్లీలల్ల ఆయనో పల్స్.. జనం కష్టాల్లో ఉంటే ముందుండే బేస్.. బాగ్ అంబర్ పేట డివిజన్ మధ్యతరగతి ఫ్యామిలీ నుంచి వచ్చి, చిన్నప్పటి నుంచే సోషల్ సర్వీస్‌లో దూసుకుపోతున్న లీడర్ ఆయన... ఆయనే మన మోర శ్రీరాములు ముదిరాజ్ . ప్రస్తుతం బీఆర్ఎస్ పార్టీలో ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్‌కు రైట్ హ్యాండ్‌లా ఉంటూ, జనాల గుండెల్లో మాత్రం లెఫ్ట్, రైట్ అన్న తేడా లేకుండా చోటు సంపాదించుకున్నాడు.

### మట్టి వినాయకుడి నుంచి రాష్ట్రపతి అవార్డు దాకా.. అంతా పక్కా!

శ్రీరాములన్న స్టైలే వేరు. వినాయక చవితి వస్తే చాలు.. ఎకో-ఫ్రెండ్లీ అంటూ మట్టి విగ్రహాలను ఫ్రీగా పంచి పర్యావరణాన్ని కాపాడుతాడు. అనాథలను చేరదీసి నీడ ఇస్తాడు.. ఒకవేళ వాళ్లు చనిపోతే 'మేమున్నాం' సొంత ఖర్చులతో వాళ్ల అంత్యక్రియలను గ్రాండ్‌గా జరిపించి మానవత్వాన్ని చాటుకుంటాడు.

ఇక గల్లీలల్ల ఏ చిన్న సమస్య ఉన్నా సరే.. అధికారుల వెనుక పడి, పని అయ్యేంత వరకు వదలకుండా 'మంకు పట్టు' పట్టడంలో అన్నకు అన్నే సాటి! ఈయన చేసిన సోషల్ సర్వీస్‌కు 2012ల కేంద్ర ప్రభుత్వమే ఫిదా అయి, సాక్షాత్తు దేశ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ చేతుల మీదుగా 'జాతీయ ఉత్తమ సామాజిక సేవకుడు' అవార్డు ఇప్పించింది. ఇది జగమెరిగిన సత్యం, అంబర్‌పేట నమ్మిన నిజం..

### సీన్ కట్ చేస్తే.. ఇప్పుడు ఊరంతా ఒక్కటే చర్చ!

గత కొన్నేండ్లుగా రామంతాపూర్ నుంచి అంబర్ పేట ఛేనంబర్ వరకు ఏ ఒక్క బస్ స్టాప్ కాడ కూడా ప్రతినిధి లేదు. ఎండ కొడితే ప్రయాణికులు మాడిపోవాలె, వానొస్తే తడిసి ముద్దవ్వాలె. ఒకసారి మన ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్‌తో కలిసి శ్రీరాములు కారులో వెళ్తుంటే ఈ పబ్లిక్ తిప్పలు కంటికి పడ్డాయి. ఎమ్మెల్యే వెంటనే స్పందించి అధికారులతో మాట్లాడి పర్మనెంట్ షెల్టర్ల కోసం ప్రాసెస్ స్టార్ట్ చేశారు. కానీ, ఇప్పుడు నడుస్తున్నది వానాకాలం.. అప్పటివరకు పబ్లిక్ ఇబ్బంది పడొద్దని శ్రీరాములన్నకు 'దిల్' చలించింది.

### దోస్త్ ఉన్నాడుగా.. షెల్టర్ లేచిందిగా!

అనుకున్నదే తడువుగా.. తన జిగ్రీ దోస్త్, మెకానికల్ ఇంజనీర్ అయిన శ్రీధర్‌ను పిలిచాడు శ్రీరాములన్న."అధికారుల పర్మిషన్లు, ఫండ్లు వచ్చేదాకా ఆగుడు లేదు.. మన సొంత పైసలతోనే పబ్లిక్ కోసం ప్రతినిధి లేపుదాం అని ఇద్దరు దోస్తులు డిసైడ్ అయ్యారు.రెండు రోజుల క్రితం శ్రీరమణ చౌరస్తా బస్ స్టాప్ కాడ రాత్రికి రాత్రే కిర్రాక్ షెల్టర్ రెడీ అయిపోయింది. ఎండకు నీడ, వానకు గొడుగులా నిలిచిన ఈ అందంగా ముస్తాబు చేసిన షెల్టర్ ను చూసి స్థానికులతో పాటు, బస్సు ప్రయాణికులు దండం పెడుతున్నారు. "హాట్సాఫ్ శ్రీరాములన్న.. లీడర్ అంటే గిట్ల ఉండాలె!" అంటూ పబ్లిక్ జేజేలు కొడుతున్నారు. పబ్లిక్ ప్రాబ్లమ్స్ పైన అన్న కొట్టిన దెబ్బకు ఇప్పుడు అంబర్ పేట అంతా శ్రీరాములన్న గురించే ముచ్చట నడుస్తోంది!

### పబ్లిక్ ఇబ్బంది చూస్తూ ఊరుకునే ముచ్చటే లేదు

- మోర శ్రీరాములు ముదిరాజ్



"రామంతాపూర్ నుంచి అంబర్ పేట చే నంబర్ దాకా బస్సు ప్రయాణికుల పరేషాన్ కళ్లార చూసిన. మన ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్న దృష్టికి తీసుకెళ్లగానే ఆయన వెంటనే రెస్పాండ్ అయి ప్రపోజల్స్ పెట్టారు. కానీ, ఇప్పుడు ఫుల్ వానాకాలం వస్తోంది. దోస్త్ శ్రీధర్‌తో మాట్లాడి, 'మన సొంత పైసలతోనే ఇప్పుడు రెండు రోజుల్లో పని ఖతం చేశాం...




## కాలేరు మణి అన్న 'చలో సరూర్ నగర్' ర్యాలీ హిట్..

### వేలాది మందితో ఎల్బీనగర్ రూట్ !

ఇయ్యాల్టి న్యూస్, అంబర్‌పేట, జూలై 18: బీఆర్ఎస్ యువ నాయకుడు కాలేరు మణికాంత్ ఆధ్వర్యంలో జరిగిన 'చలో సరూర్ నగర్ యువ సంగ్రామ సదస్సు' బైక్ ర్యాలీ దద్దరిల్లిపోయింది.. అంబర్‌పేట నియోజకవర్గ నలుమూలల నుంచి వేలాదిగా యువకులు, నిరుద్యోగులు, బిఆర్ఎస్ కార్యకర్తలు గల్లీల నుంచి కదిలారు. అంబర్‌పేట డివిజన్ ఎంసిహెచ్ గ్రౌండ్ నుండి వేలాది మంది బైకులతో సరూర్ నగర్ స్టేడియం వరకు భారీ ర్యాలీ రోడ్లపై హల్చల్ చేసింది. అనంతరం అక్కడ జరిగిన భారీ బహిరంగ సభలో అందరూ ఉత్సాహంగా ఉన్నారు. ఈ కిర్రాక్ ప్రోగ్రామ్‌లో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మల్లికార్జున్ యాదవ్, చంద్రమోహన్, పాల్గొని ర్యాలీని విజయవంతం చేశారు. మొత్తానికి మణికాంత్ అన్న ఊపుకు అంబర్‌పేట అడ్డా షేక్ అయిపోయిందని గుసగుసలు నడుస్తున్నాయి.

## కేటీఆర్ అన్నకు 'సలాం' కొట్టిన సురేష్ గౌడ్..

### యువ సంగ్రామ సదస్సులో కలిసిన గోల్నాక లీడర్!



ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, జూలై 18: యువ సంగ్రామ సదస్సు వేదికగా పొలిటికల్ హీట్ పెరిగిన వేళ.. గోల్నాక డివిజన్ బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు సురేష్ గౌడ్ ఆకర్షణగా నిలిచారు. తెలంగాణ ప్రజల ఆశయాల కోసం, నిరుద్యోగుల హక్కుల కోసం నిరంతరం ఫైట్ చేస్తున్న బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మన కేటీఆర్ అన్నను సురేష్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిశారు. సదస్సు సక్సెస్ అయిన జోష్‌లో కేటీఆర్ అన్నకు శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. గోల్నాక డివిజన్‌లో పార్టీ పటిష్టతకు, యువతను ముందుకు నడిపించడానికి తాము ఎప్పుడూ ముందే ఉంటామని ఈ సందర్భంగా సురేష్ గౌడ్ స్పష్టం చేశారు.

## శ్రీలత మేడమ్ 'గ్రేట్' గురూ..

### హైదరాబాద్ ఆర్ఎంగా ఛార్జ్ .. కార్మిక పరిషత్ గ్రాండ్ వెల్కం!




ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, జూలై 18: హైదరాబాద్ రీజియన్ మేనేజర్ గా కొత్త బాధ్యతలు స్వీకరించిన శ్రీలత మేడమ్‌ను కార్మిక పరిషత్ రాష్ట్ర కమిటీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి గ్రాండ్‌గా అభినందించారు. రంగారెడ్డి ఆర్ఎంగా బదిలీ అవుతున్న టైంలో.. కండక్టర్ల తిప్పలు ఎట్లుంటాయి, ఈ టీటీఐలు కేసులు రాసేటప్పుడు జరిగే లఫడాలు ఏంటి అనే విషయాలపై మేడమ్ ఇచ్చిన స్పీచ్ ప్యాసింజర్ సీట్లలో కూర్చున్న ప్రతి కండక్టర్ గుండెకు తాకింది. 'ఉన్నతాధికారులు కూడా కష్టాలు గింత బాగా అర్థం చేసుకుంటున్నారా' అని కండక్టర్లంతా ఖుష్ అవుతుంటే.. కార్మిక పరిషత్ సంస్థలను మేడమ్‌కు స్పెషల్ థాంక్స్ చెప్పారు. ఈ కిర్రాక్ ప్రోగ్రామ్‌లో కార్మిక పరిషత్ జనరల్ సెక్రటరీ బి. యాదగిరి, డిప్యూటీ జనరల్ సెక్రెటరీ కె. మల్లేష్, జైంట్ సెక్రటరీ వెంకటేష్, పబ్లిసిటీ సెక్రటరీ సుదర్శన్, లీడర్లు భాగేశ్వర్, శంకర్ తదితర రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉన్నరు..

## బర్కత్‌పురా అడ్డాపై బిజెపి పెద్దల మీటింగు..

### దీపక్ రెడ్డి ఆధ్వర్యంలో రేపు జిల్లా కార్యవర్గ సభ కిర్రాక్..!



ఇయ్యాల్టి న్యూస్, అంబర్‌పేట, జూలై 18: భారతీయ జనతా పార్టీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా కార్యవర్గ సమావేశానికి ముహూర్తం ఫిక్స్ అయింది. రేపు ఆదివారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు బర్కత్‌పురాలోని హైదరాబాద్ నగర కార్యాలయంలో ఈ మీటింగ్ జరగబోతోంది. సెంట్రల్ జిల్లా బిజెపి ప్రెసిడెంట్ లంకల దీపక్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగే ఈ ప్రోగ్రామ్‌కు పొలిటికల్ పెద్ద లీడర్లు కదిలివస్తున్నారు. ఈ సభకు ముఖ్య అతిథులుగా స్టేట్ బిజెపి ప్రెసిడెంట్ ఎన్. రామచంద్రరావు, కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి, జాతీయ ఓబిసి మోర్చా ప్రెసిడెంట్ డాక్టర్ కె.లక్ష్మణ్, మంత్రి చంద్రశేఖర్ తివారి, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎన్. గౌతమ్ రావు హాజరై పార్టీ క్యాడర్‌కు ఫుల్ జోష్ నింపనున్నారు. రేపటి మీటింగ్‌తో బర్కత్‌పురా రూట్ అంతా కాషాయమయం కావడం ఖాయంగా కనిపిస్తోంది.



## కాంగ్రెస్ నడిపిస్తున్నది 'లూటీఫికేషన్'..

### 70వేల ఉద్యోగాలు చూపిస్తే పాలిటిక్స్ నుంచే తప్పుకుంటా: కేటీఆర్

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 18: సరూర్ నగర్ 'యువ సంగ్రామ సదస్సు'వేదికగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్న కాంగ్రెస్ సర్కార్‌పై పూనకాలొచ్చినట్టు విరుచుకుపడ్డారు.. "రాష్ట్రంలో నడుస్తున్నది నోటిఫికేషన్ కాదు బాస్.. పక్కా లూటీఫికేషన్ అని కాంగ్రెస్ లీడర్లు జాబుల క్యాలెండర్ పక్కనబెట్టి జేబులు నింపుకుంటున్నారు. కొలువుల కుంభమేళా అని చెప్పి కుంభకోణాల కుంభమేళా చేస్తున్నారు" అంటూ మండిపడ్డాడు. కాంగ్రెస్ ఇచ్చిన 70 వేల ఉద్యోగాల ముచ్చట నోటిఫికేషన్లతో సహా నిరూపిస్తే.. తాను శాశ్వతంగా పాలిటిక్స్ బంద్ చేసి, రాహుల్ గాంధీకి జై కొడతానని గట్టిగా సవాల్ విసిరారు.

నమ్మించి మోసం చేయడంలో రేవంత్ రెడ్డి పీహెచ్?డీ చేశాడని.. కేసీఆర్ సార్ ఇచ్చిన నోటిఫికేషన్లకు అపాయింట్‌మెంట్ లెటర్లు ఇస్తూ రేవంత్ రెడ్డి క్రెడిట్ చోరీ చేస్తున్నాడని ఫైర్ అయ్యారు. "పోలీస్ ఉద్యోగాలు అడిగితే ఎండ్రిన్ తాగి చావమంటారా? నీ క్లైమాక్స్ హిట్లర్ కంటే దారుణంగా ఉంటది రేవంత్ రెడ్డి గుర్తుపెట్టుకో! ఇగ ఇప్పటివరకు ఒక లెక్క.. ఇకనుంచి మరో లెక్క. కాంగ్రెస్ ద్రోహానికి యువత ఘోరీ కట్టడం ఖాయం" అంటూ కేటీఆర్ అన్న ఊరమాస్ జంగ్ సైరన్ మోగించారు!

## కల్తీగాళ్లకు ఇక 'దిమ్మతిరిగే'దెబ్బ..

### ఫుడ్, మెడిసిన్ కల్తీ చేస్తే జైలుకే! అధికారులకు రేవంత్ అన్న గట్టి ఆర్డర్!



ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 18: మార్కెట్లో దొరికే పాలు, పండ్లు, కూరగాయలల్ల విచ్చలవిడిగా కెమికల్స్ కలిపి పబ్లిక్ ప్రాణాలతో ఆడుకుంటున్న కల్తీ గాళ్లపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫుల్ ఫైర్ అయ్యారు.. ఎంసీహెచ్ఆర్డీ లో జరిగిన సమీక్షలో సీఎం మాట్లాడుతూ.. "కెమికల్స్ వేసి పండ్లను మగ్గపెట్టడం, కూరగాయలను నిల్వ ఉంచడం వల్ల జనాలు రోగాల బారిన పడుతున్నారు. ఆఖరికి మన కెమికల్ తిండిని చూసి విదేశాలు కూడా ఇంపోర్ట్ చేసుకోవడానికి దండం పెడుతున్నాయి" అని ఆందోళన పడ్డారు. ఆర్గానిక్ పేరుతో రేట్లు పెంచి నమ్మించే టోళ్లకు కూడా చెక్ పెట్టాలన్నారు.కల్తీలను ఖతం చేయడానికి కఠిన చట్టాలు ఉన్న దేశాలకెళ్లి అక్కడి రూల్స్ స్టడీ చేసి రిపోర్ట్ తేవాలని అధికారులను రేవంత్ అన్న ఆదేశించారు. త్వరలోనే అసెంబ్లీలో ఫుల్ డిస్కషన్ పెట్టి, పబ్లిక్ అభిప్రాయాలు కూడా తీసుకొని కల్తీ గాళ్ల తాట తీసేలా ఒక కిర్రాక్ చట్టం తెస్తామని సీఎం గట్టిగా చెప్పారు!

## ప్రవీణ్ ముదిరాజ్‌కు బంపర్ ఆఫర్..

### తెలంగాణ రక్షణ సేన యువజన విభాగం స్టేట్ సెక్రటరీగా నియామకం!



ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, జూలై 18: తెలంగాణ మూవ్‌మెంట్ నుంచి గల్లీలల్ల తిరుగుతూ, విద్యార్థి దశలోనే ఎన్నో ప్రోగ్రామ్స్ చేసి, గతంలో 'తెలంగాణ జాగృతి' హైదరాబాద్ సిటీ ప్రెసిడెంట్‌గా ఫుల్ ఫేమ్ తెచ్చుకున్న మన అంబర్ పేట కె. ప్రవీణ్ ముదిరాజ్‌కు గట్టి ప్రమోషన్ దక్కింది.. ఆయన చేసిన కష్టాన్ని, లీడర్‌షిప్ క్వాలిటీస్‌ని గుర్తించి.. 'తెలంగాణ రక్షణ సేన' యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఆయనను నియమించారు.ఈ సందర్భంగా ప్రవీణ్ ముదిరాజ్ మాట్లాడుతూ..

తనపై నమ్మకంతో ఈ పెద్ద బాధ్యతను అప్పగించిన తెలంగాణ రక్షణ సేన వ్యవస్థాపక అధ్యక్షురాలు, మన కల్వకుంట్ల కవితక్కకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఇకపై కూడా యువత సమస్యలపై ఫైట్ చేస్తానని, తనకు సపోర్ట్ చేసిన దోస్తులందరికీ పేరుపేరునా నమస్కారాలు అని అన్న ఫుల్ జోష్‌లో చెప్పారు!

ఇయ్యాల్టి NEWS Local 2 GlobaL
https://epaper.eyyaltynews.in/

# లవ్ మ్యారేజ్ చేసుకుని.. మొగుడ్ని మరో లవర్‌తో లేపేసిన కిలాడీ పెళ్లాం!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 1:** ఉత్తరప్రదేశ్‌లోని మీరట్‌లో ఘోరం జరిగింది. ప్రేమించి పెళ్లి చేసుకున్న మొగుడ్ని, ప్రియుడితో కలిసి ఓ భార్య అతి దారుణంగా చంపేసింది. అతుల్ కుమార్ అనే స్కూల్ ఓనర్ భార్య దామినికి, వాళ్ల స్కూల్ వ్యాన్ డ్రైవర్ తుషార్‌తో అక్రమ సంబంధం ఏర్పడింది. దీనికి అడ్డొస్తున్న మొగుడ్ని వదిలించుకోవాలని స్కెచ్ వేసింది. ఇద్దరు పాములవాళ్లను కలిసి ఓ విషపూరితమైన పామును సంపాదించింది. ముందుగా మొగుడికి పాలల్లో నిద్రమాత్రలు కలిపి ఇచ్చింది. వాడు స్పృహ తప్పి పడిపోగానే, దుప్పటి లోపల పామును వదిలేసింది. అది కరవడంతో అది అక్కడికక్కడే ఖతమైపోయాడు. తెల్లరక పాము కరిచి చనిపోయాడంటూ డ్రామాలేసింది. కానీ, అనుమానం వచ్చిన పోలీసులు ఆమె ఫోన్ కాల్స్ చెక్ చేయడంతో అసలు రంగు బయటపడింది. పోలీసులు పెళ్లాంతో పాటు ఆమె ప్రియుడ్ని, ఆ పాములవాళ్లను లోపలేశారు.







## పంజాబీ భామా హాట్ షో..

### బోల్డ్ బ్యూటీ సోనమ్ బజ్వా లేటెస్ట్ పిక్స్!

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూలై 18:** సోనమ్ బజ్వా.. ఉత్తరాఖండ్ నుంచి వచ్చిన ఈ బ్యూటీకి తెలుగు ప్రేక్షకులతో పెద్దగా పరిచయం లేదు కానీ ఆ మధ్య సుశాంత్ నటించిన "ఆటాడుకుందాం రా"లో మాత్రం నటించింది. తరువాత పెద్దగా అవకాశాలు లేక పంజాబీ, బాలీవుడ్ సినిమాల్లో నటించింది.



### సాక్షి మాలిక్ అందాల విందు..

## అదరహో అనాల్సిందేగా..

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూలై 18:** కాలేజీ రోజుల నుంచే మోడలింగ్‌లో మార్క్ చూపించి, సిల్వర్ స్క్రీన్‌పై తళుక్కుమంది సాక్షి మాలిక్. "సోనూ కె తిటు కి" సినిమాలో బామ్ డిగ్గీ డిగ్గీ సాంగ్‌తో కుర్రాళ్ల గుండెల్ని కొల్లగొట్టింది. ఇన్‌స్టాగ్రామ్‌లో హాట్ పిక్స్ అప్‌లోడ్ చేస్తూ సెగలు రేపుతోంది.

## కాలినడకన తిరుమల కొండెక్కిన ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ భార్య..

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూలై 18:** ఏపీ డిప్యూటీ సీఎం, సినీ హీరో పవన్ కళ్యాణ్ సతీమణి అన్నాలెజినోవా తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి వారిని దర్శించుకున్నారు. శనివారం ఉదయం సుప్రభాత సేవలో ఆమె పాల్గొన్నారు. అంతకముందు అలిపిరి నుంచి కాలినడక మార్గంలో ఆమె తిరుమలకు చేరుకున్నారు. ఆమెకు శుక్రవారం రాత్రి టీటీడీ అధికారులు స్వాగతం పలికారు. ఆ తరువాత శ్రీవారి దర్శనానికి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఇటీవల పవన్ కళ్యాణ్ భుజానికి శస్త్రచికిత్స విజయవంతంగా జరిగిన నేపథ్యంలో ఆమె తిరుమల చేరుకుని మొక్కు తీర్చుకున్నారు. భక్తులతో కలిసి తిరుమల మెట్లు ఎక్కడం ఎంతో ఆనందంగా ఉందన్నారు.



## బెంగళూరుల వింత చోరి

### ఆడోళ్ల లోదుస్తులు దొంగిలిస్తున్నోడు దొరికిండు!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 18:** బెంగళూరుల గమ్మతి పంచాయితీ పంచాయితీ బయటపడ్డది. హోయసళ నగర్ల ఆడోళ్లు ఉతికి ఆరేసిన లోదుస్తులు రాత్రికి రాత్రే మాయమైతున్నయి. వింత ఏందంటే.. మొన్న ఎత్తుకపోయిన బట్టలను మల్ల తెచ్చి ఆడనే వేసి, కొత్త బట్టలను ఎత్తుకపోతుండు ఓ దొంగ. ఇట్లా రోజు జరుగుతుంటే అనుమానం వచ్చి మహిళలు డాబా పైన సీసీటీవీ కెమెరా పెట్టింద్రు. ఓ రోజు తెల్లవారుజామున 3 గంటలకు ఒకడు పాత బట్టలు తెచ్చిపెట్టి, కొత్త బట్టలు పట్టుకపోతుండగా కెమెరాల రికార్డ్ అయింది. ఆ వీడియో ఆధారంగా పోలీసులు




అస్సాంకు చెందిన 23 ఏండ్ల అబ్దుల్ హుస్సేన్ అనేటోడిని పట్టుకున్నారు. వానికి ఇట్లా ఆడోళ్ల లోదుస్తులు దొంగిలించి, ఒక రాత్రి వాడుకుని మల్లా తెచ్చిపెట్టే పిచ్చి అలవాటు (సైకో ఫెటిష్) ఉన్నట్టు పోలీసులు చెబుతున్నారు. కేసు పెట్టి ఇంకా ఎక్కడెక్కడ ఇట్లా చేసిందో అని పోలీసులు ఆరా తీస్తున్నారు.



## బంగారు బొమ్మలా శృతి హాసన్..

### నెటిజన్ల మనసు దోచేస్తున్న అందం


**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూలై 18:** చీరలో నటి శృతి హాసన్ మెరిసిపోతున్న ఫోటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. సాంప్రదాయక కట్టులో ఆమె ఎంతో క్యూట్‌గా కనిపిస్తోంది. ఈ మెరిసే లుక్ నెటిజన్లను విపరీతంగా ఆకట్టుకుంటోంది. ఆమె అందం, చిరునవ్వు చూసి అభిమానులు 'బంగారు బొమ్మ' అంటూ కామెంట్లతో ముంచెత్తుతున్నారు.



## రచ్చరచ్చ చేస్తోన్న రుహిసింగ్..

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూలై 18:** రుహిసింగ్.. ఫెమినా మిస్ ఇండియాలో రన్నరప్‌గా నిలిచింది. 2014లో మిస్ ఇండియా యూనివర్స్ ఇన్ పీస్ అండ్ హ్యుమానిటీ టైటిల్ కైవసం చేసుకుంది. హాట్ మోడల్‌గా రుహి సింగ్ పేరు గడించింది. తాజాగా ఆమె.. మగవాడి మనసు దోచేస్తోంది.. ఆరడుగుల ఎత్తు ఉన్న ఈ అమ్మడు.. ఇన్‌స్టాగ్రామ్‌ను ప్లాట్‌ఫాంగా ఉపయోగిస్తూ ఫ్యాన్ ఫాలోయింగ్‌ను సంపాదిస్తోంది. సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్ ఉంటూ తన ఫ్యాన్స్ గుండెల్లో ఫొటోల గునపాలు దింపేస్తోంది.

## కారు ఎక్కినం.. కేకు తిన్నం.. పిల్లల ముఖాల్లో పైసల్లేని సంతోషం!




**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 1:** సోషల్ మీడియాలో ఎన్నో వీడియోలు వస్తున్నాయి కానీ, ఈ నడుమ ఒక గమ్మతి వీడియో తెగ వైరల్ అయి గుండెలను పిండేస్తోంది. అందులో చిన్న పిల్లల అమాయకత్వం, వాళ్ళ చిన్న చిన్న ముచ్చట్లు ఇద్దరు చూస్తే ఎవరికైనా కండ్లల్ల నీళ్లొస్తయి. ఒక రోడ్డు పక్కన కారు ఆగి ఉంటే.. ఒక అక్క, తమ్ముడు ఆ కారునే ఆశగా చూస్తా. వాళ్ళు పేద పిల్లల్లాగ ఉన్నారు. కారు డ్రైవర్ కనిపిస్తేనే.. "అన్నా, మేము నీ కారు ఎక్కవచ్చా? మాకు చానా ముచ్చటగా ఉన్నది. మేమెప్పుడూ ఏసీ టాక్సీల కూసోలేదు" అని ఆ పిల్ల అడిగాడు. ఆ మాటలకు కారు ఓనర్ మనసు కరిగి, నవ్వుకుంటా వాళ్ళను లోపలికి రానిచ్చిండు. కారు ఎక్కంగనే ఆ తమ్ముడు "నాకు కేక్ తినాలని ఉన్నది" అన్నాడు. అక్కనేమో.. "మేము ఏసీ వాళ్ళు కూసున్నామని మా అత్తమ్మకు చూపెట్టాలి, కారును కొంచెం వెనక్కి పోనియ్యి అన్న" అని అమాయకంగా అడిగారు. మనకు కారెక్కుడు మామూలు విషయమే కావచ్చు కానీ, వాళ్లకు అది ఒక పెద్ద కల. ఆ కారు ఓనర్ కూడా మంచి మనసుతో పిల్లల్ని ముద్దు చేసిండు. "ఎప్పుడూ తెల్వని వాళ్ళ కార్లు ఎక్కొద్దు" అని బుద్ధి మాటలు చెప్తా.. వాళ్ళని హోటల్‌కు తీసుకపోయి కేక్ కొనిచ్చిండు. ఆ కేక్ తింటుంటే వాళ్ళ మొహాల్లో కనిపించిన ఆనందం చూసి జనాలంతా "నిజమైన సంతోషం పైసల్లో ఉండదు.. ఇట్లాంటి చిన్న చిన్న ముచ్చట్లలోనే ఉంటాదు" అని మెచ్చుకుంటా వీడియో తెగ షేర్ చేస్తున్నారు.

## ప్రియాంక చోప్రా బర్త్‌డే స్పెషల్..

### 'వారణాసి' నుంచి రెండు కొత్త పోస్టర్లు విడుదల

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూలై 18:** బాలీవుడ్ స్టార్ నటి ప్రియాంక చోప్రా ప్రస్తుతం సూపర్ స్టార్ మహేష్ బాబు హీరోగా, దర్శకధీరుడు రాజమౌళి దర్శకత్వంలో తెరకెక్కుతున్న భారీ బడ్జెట్ చిత్రం 'వారణాసి'లో హీరోయిన్‌గా నటిస్తున్న విషయం తెలిసిందే. కొంతకాలం క్రితం ఈ సినిమా నుంచి ప్రియాంక చోప్రాకు సంబంధించిన ఓ పోస్టర్‌ను మేకర్స్ విడుదల చేశారు. అందులో ఆమె పసుపు రంగు చీరలో, చేతిలో గన్ పట్టుకుని కనిపించగా, ఆ పోస్టర్ అప్పట్లో సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అయింది. ఆ తర్వాత ఆమెకు సంబంధించిన ఎలాంటి పోస్టర్‌ను విడుదల చేయలేదు. అయితే ఈరోజు ప్రియాంక చోప్రా పుట్టినరోజు సందర్భంగా చిత్ర బృందం ఆమెకు శుభాకాంక్షలు తెలుపుతూ రెండు కొత్త పోస్టర్లను విడుదల చేసింది. మొదటి పోస్టర్‌లో ప్రియాంక చోప్రా ప్రకృతి ఒడిలో ఉల్లాసంగా గాల్లోకి ఎగిరిన క్షణాన్ని ఎంతో అందంగా ఆవిష్కరించారు. వెనుకన కనిపించే పర్వత శ్రేణులు, మైదానంలో సంచరిస్తున్న జీబ్రాలు, జిరాఫీల మధ్య చిరునవ్వుతో కనిపిస్తున్న ఆమె లుక్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటోంది. ఇక రెండో పోస్టర్‌లో ప్రియాంక చోప్రా పూర్తి భిన్నమైన స్టైలిష్ అవతారంలో దర్శనమిచ్చారు. బ్లాక్ కాస్ట్యూమ్‌లో ఇంటెన్స్ లుక్, కళ్లలోని తీవ్రత, డార్క్ బ్యాక్‌డ్రాప్ కలిసి పోస్టర్‌కు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ రెండు పోస్టర్ల ద్వారా సినిమాలో ప్రియాంక చోప్రా విభిన్న షేడ్స్‌తో కూడిన శక్తివంతమైన పాత్రలో కనిపించబోతున్నారనే సంకేతాలను మేకర్స్ ఇచ్చినట్లు సినీ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.



ON BEHALFOF RRR MEDIA PRIVATE LIMITED. 2-3-603/49A, PATELNAGAR, AMBERPET, HYDERABAD.TELNGANA 500013..
EDITOR:RAMAN RAJU RATHNA.RNI NO:TG/2024/1093, Email:ramannews9@gmail.com Phone:9949152838,7013794396